# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 17 నవంబర్ 2024


### శ్రీదేవి భూదేవి సమేత

## వేంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం

**బద్వేలు అర్బన్, నవంబర్ 16 (ప్రభాతవార్త):**

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేసిన భకు _లకు బోవిళ్ల వారిపల్లె గ్రామానికి చెందిన కీ.శే. సానపురెడ్డి గోపాల్‌రెడ్డి సతీమణి కీశే.నాగ ఓబుళమ్మ జ్ఞాపకార్థం పురస్కరించుకుని వారి కుమారులు సానపురెడ్డి రామగోపాల్‌రెడ్డి,రాధాక్రిష్ణారెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో పలు వరు భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం ఆలయ ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి మరియు పలువురు కమిటి సభ్యుల చేతుల మీదుగా నిర్వహించారు.అనంతరం ఛైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రోడ్డులో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం పురస్కరించుకుని స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేసిన భక్తులను దృష్టిలో పెట్టుకుని సానపురెడ్డి రామగోపాల్‌రెడ్డి,రాధాక్రిష్ణారెడ్డి కుటుంబ సభ్యులు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విశేష రోజులలో భోజన కార్యక్రమం చేపట్టడం సంతోషకరమని , రాబోయే రోజులలో వారు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వారు ఆకాంక్షించారు. వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో సానపురెడ్డి రామచంద్రారెడ్డి, నారాయణ, రాజు, సాంబయ్య, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి పూజలు నిర్వహించిన ఇద్దరు నాయకులు అరెస్ట్

### 41నోటీసుతో విడుదల

**మదనపల్లెక్రైం, నవంబర్ 16 ప్రభాతవార్త.**

అర్ధరాత్రి క్షుద్ర పూజలు నిర్వహించిన ఇద్దరు నాయకులను శనివారం బి.కొత్తకోట పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం 41 ఏ నోటీస్ పై విడుదల చేశారు. ఎస్ఐ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తంబళ్లపల్లి నియోజకవర్గం బి.కొత్తకోట మండలంలోని అటవీప్రాంతంలో శుక్రవారం అర్ధరాత్రి ఓ పురాతన దేవాలయం వద్ద మదనపల్లెకు చెందిన చిన్నపిల్లల ఆస్పత్రి వైద్యుడు, కదిరికి చెందిన వారు పూజలు నిర్వహిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారితో పాటు మరో అయిదుగురు ఉన్నట్లు తెలుస్తుంది. శనివారం గుప్త నిధుల కోసం పూజలు చేస్తున్నట్లు విచారణలో తేలడంతో అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయమై డిఎస్పీని వివరణ కోరగా పురాతన దేవాలయం వద్ద పూజలు చేస్తుండడంతో అరెస్టు చేశామని, 41 నోటీసులిచ్చి పంపించినట్లు తెలిపారు. గుప్త నిధులకోసం వైకాపా నాయకులు అరెస్టు అయ్యారన్న సమాచారం పట్టణంలో దావణంలా వ్యాపించడంతో కలకలం రేగింది.

## మంత్రి చొరవతో...

### మారనున్న రాయచోటి-కడప జాతీయ రహదారి రూపురేఖలు



**రాయచోటి, నవంబరు 16, ప్రభాతవార్త:**

ఉమ్మడి జిల్లాల జాతీయ రహదారి అయిన కడప రాయచోటి జాతీయ రహదారికి కేంద్రం గ్రీన్ స్నిగల్ ఇవ్వడంతో ఉమ్మడి జిల్లాల ప్రజలతో పాటు వాహనదారులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. రవాణాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి చొరవతో కడప రాయచోటి జాతీయ రహదారి నిర్మాణం కోసం కేంద్రానికి నివేదికలో గ్రీన్ స్నిగల్ ఇవ్వడంతో మంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యువ నాయకులు నారా లోకేష్‌బాబులకు కృతజ్ఞతలు తెలిపారు. ఘాట్ ప్రయాణంలో నల్లేరుపై నడక అన్న చందంగా ప్రయాణం చేస్తూ వెళ్లేవారని ప్రస్తుతం నాలుగు వరుసల టన్నెల్ జాతతీయ రహదారి నిర్మాణానికి కేంద్రం కూడా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కడప-రాయచోటి జాతీయ రహదారుల రూపురేఖలు మారనున్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా జిల్లాలో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి మంత్రి పదవి రావడం జిల్లా ప్రజలు చేసుకున్న పుణ్యమని రాబోయే రోజుల్లో కూడా రాయచోటి చుట్టుపక్కల కూడా ఎక్కడా రోడ్డు లేదనే ప్రసక్తే లేకుండా అన్ని రోడ్లను సుందరంగా తీర్చిదిద్ది అన్నమయ్య జిల్లాను కూడా సుందరంగా తీర్చిదిద్ది అన్నమయ్య జిల్లాను కూడా సుందరంగా చేయనున్నట్లు మండిపల్లి వర్గీయులు చెబుతున్నారు.

### రిజర్వాయర్ల అభివృద్ధి పనులకు

## రూ.156.60 కోట్లు మంజూరు చేయాలి

- జలవనరుల శాఖామంత్రిని కోరిన రవాణా శాఖామంత్రి

**రాయచోటి, నవంబరు 16, ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లాలో రైతులు, ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా పీలేరు మండిపల్లి నాగిరెడ్డి శ్రీనివాసపురం రిజర్వాయర్, అడవిపల్లె రిజర్వాయర్‌లో హెచ్ఎన్ఎస్ఎస్ మెయిన్ కెనాల్ బ్యాలెన్స్ పనులను పూర్తి చేసేందుకు రూ.156.60 కోట్లు మంజూరు చేయాలని శనివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విజయవాడలోని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. రాబోయే రోజుల్లో నీటి నిల్వలు పెంపొందిస్తూ జిల్లాలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి తమ వంతు సహాయ సహకారాలు ఇవ్వాలని జలవనరుల శాఖ మంత్రిని కోరడం జరిగిందన్నారు.



### కన్నెమడుగు సంఘమిత్ర విచారణపై

## ఐకేపీలో గందరగోళం

- ఓవర్గం మహిళలు రోడ్డుపై బైఠాయింపు - చెదరగొట్టిన పోలీసులు



**తంబళ్లపల్లె, నవంబరు 16, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండలం కన్నెమడుగు సంఘమిత్ర సుగుణమ్మ గత కొన్నేళ్ల క్రితం ఎంపికై విధులు నిర్వహిస్తోంది. ఆమె నియామకం రద్దు చేయాలని కన్నెమడుగుకు చెందిన ఓ వర్గం నాయకులు గత కొద్ది రోజులు క్రితం మహిళల చేత జిల్లా కేంద్రంలో ఆందోళన చేశారు. ఈ సమస్య రోజు రోజుకు జఠిలం కావడంతో జిల్లా కలెక్టర్, సెర్ఫ్ పీడీలు వీవో సమావేశం నిర్వహించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఈ విషయమై వారి ఆదేశాల మేరకు శనివారం డీపీఎంలు వేణుమాధవ్, ప్రసాద్‌రెడ్డి, ఏపీఎం గంగాధర్‌లు ఐకేపీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. వీవో లీడర్లతో పాటు మహిళా సభ్యులు హాజరవడంతో విచారణ రసాభసగా మారింది. అధికారులు కన్నెమడుగు నుంచి వచ్చిన మహిళలతో విచారణ జరిపి వెలుగు నియమ నిబంధనల మేరకు సంఘమిత్ర నియామకం ప్రాధాన్యత క్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓసీలకు ఇవ్వడం జరుగుతుందని తెలపడంతో ఓ వర్గం మహిళలు అధికారులపై మండిపడ్డారు. కన్నెమడుగులోని మహిళా సంఘాలకు అన్ని రకాలుగా సహకరిస్తామని అధికారులు సర్ది చెప్పినా సభ్యులు రెచ్చిపోయి బీసీ వర్గానికి చెందిన సంఘ మిత్రను తొలగించాలని వారికి చెందిన ఓ అగ్రవర్ణాల మహిళను నియమించాలని పట్టుబట్టారు. మహిళలు అరుపులు, కేకలతో గందరగోళం నెలకొంది. రెచ్చిపోయి మూకుమ్మడిగా ఎంపీడీవో కార్యాలయం ఎదుట రోడ్డుపై అడ్డంగా బైఠాయించారు. టీడీపీ నాయకులు సైతం అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ విషయమై బైఠాయింపు వద్ద తమను అనుచితంగా ప్రవర్తించారని మండల టీడీపీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, కన్నెమడుగు గ్రామ కమిటీ అధ్యక్షుడు సురేంద్రలు పోలీసు స్టేషన్‌లో మదన్‌మోహర్‌రెడ్డి, కేఆర్ మల్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, చౌడేశ్వరతో పాటు ధర్నాలో పాల్గొన్న అంగన్‌వాడీలు రమాదేవి, లక్ష్మీనారాయణమ్మ, స్వాతి, పరమేశ్వరి, ఆశా వర్కర్ భార్గవి, ఫీల్డ్ అసిస్టెంట్ భారతిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘ మిత్ర నియామక ప్రక్రియ రాజకీయ రంగు పలుముకోవడంతో అధికారులకు మాత్రం తలనొప్పిగా మారింది.

## కబ్జాలు చేసేది మీరు.. ఫిర్యాదులు మాపైనా?

- తొండూరులో వందల ఎకరాల ప్రభుత్వ భూమి రిజిస్ట్రేషన్
- అటవీ భూమినీ ఆక్రమించి సాగు చేసిన ఎంపీ పీఏ రాఘవరెడ్డి
- గుట్టను సైతం హరింపచేసిన దేవిరెడ్డి
- కబ్జా చేసిన మున్సిపల్ ఛైర్మన్ సోదరుడు
- చర్చి ముసుగులో వందల ఎకరాల భూమి ఆక్రమణకు ప్రణాళికలు
- సెంటు కబ్జా చేసినట్లు చూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తా
- నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి



**పులివెందుల, నవంబరు 16, ప్రభాతవార్త :**

పులివెందుల నియోజకవర్గంలో గత ఐదేళ్లుగా కబ్జాలు మీరు చేసి మా ప్రభుత్వం వచ్చిన ఐదు నెలలకే మేము చేశామంటూ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఫిర్యాదు చేయడం హాస్యాస్పదంగా ఉందని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) అన్నారు. పులివెందులలోని తెదేపా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నాలుగు రోజుల క్రితం ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి భూ అక్రమాలపై పులివెందుల ఆర్డీవోను కలిసి భూ ఆక్రమణలకు సంబంధించి ఫిర్యాదు చేయడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. గత ఐదేళ్ల వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ పాలనలో చేసిన భూ అక్రమాల గురించి వెలికి తీయండి అని ఎంపీ అవినాష్‌రెడ్డి చెప్పకనే చెబుతున్నారన్నారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సమీప బంధువు తొండూరు మండలం చిన్నకత్తెరపల్లె వద్ద 200 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి దానికి రూ.50వేలు విలువ కట్టి కొన్నట్లుగా చూపించి రిజిస్ట్రేషన్ కూడా చేసినది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. వైఎస్ వివేకా కేసులో సహ ముద్దాయి అయిన దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, అతని కుమారుడు చైతన్యరెడ్డి పేరు మీద గుట్టనే కరిగించి దాదాపు 40 ఎకరాలకు పైగా ఆక్రమించినది వాస్తవం కాదా అని ఆయన అన్నారు. అంబకపల్లెలో స్వయానా ఎంపీ పీఏ రాఘవరెడ్డి ఫారెస్టు ల్యాండ్‌ను ఆక్రమించి సాగు చేస్తున్నారని, పులివెందులలోని కదిరిరోడ్డులో 16 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆర్డీవో ఆఫీసులో పనిచేస్తున్న మున్సిపల్ ఛైర్మన్ సోదరుడు ఆక్రమించలేదా అని ఆయన ప్రశ్నించారు. వేంపల్లె మండలంలోని గండిరోడ్డు, పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని జడ్పీటీసీ ఆక్రమించి దానిని లీజ్‌కు ఇచ్చి ఇప్పటికీ అద్దెను తీసుకుంటున్నారన్నారు. కదిరిరోడ్డులో కనంపల్లె వద్ద చర్చి నిర్మాణం పేరుతో వందల ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయన్నారు. సమీప గ్రామస్థులకు పశువులు మేపుకోవడానికి కూడా ప్రభుత్వ భూమి లేదని మొరపెట్టుకున్నా ఎంపీ అవినాష్‌రెడ్డి తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డి కరుణించలేదన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే వైఎస్ ఆర్‌సీపీ నాయకుల భూ ఆక్రమణాలు అంతా ఇంతా కాదని, త్వరలోనే అన్నీ బయటకు తీస్తామని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు మీకు సంబంధించిన భూమిని ఎవరైనా గత ప్రభుత్వంలో ఆక్రమించుకుని 1బి మార్చుకుని ఉంటే అటువంటి వారిపై పులివెందుల ఆర్డీవోకు, డీఎస్పీకి ఫిర్యాదు చేయాలని, మీ భూమిని ఆక్రమించుకున్నట్లు రికార్డులు ఉంటే తమ వద్దకు కూడా తీసుకువస్తే న్యాయం చేస్తామన్నారు. రాష్ట్రాన్ని ప్రగతి బాటలో నిలబెట్టాలని కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారన్నారు. అన్యాయం జరిగితే సహించేది లేదన్నారు. పులివెందుల నియోజకవర్గంలో ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు ఎప్పుడే కానీ ప్రభుత్వ భూమి ఆక్రమించుకున్నట్లు వైఎస్ఆర్‌సీపీ నాయకులు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని బీటెక్ రవి సవాల్ విసిరారు. సభ్యత్వ నమోదుకు సంబంధించి వైఎస్ఆర్‌సీపీ నాయకులు మాట్లాడడం అర్థరహితం అన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ టీడీపీ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

### తహశీల్దార్ కార్యాలయం వద్ద

## మాజీ సైనికులు ధర్నా

అక్రమ భవన నిర్మాణాలు ఆపాలంటూ డిమాండ్



ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

**మదనపల్లె, నవంబర్ 16 ప్రభాతవార్త :**

తహశీల్దార్ కార్యాలయం వద్ద శనివారం మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కోర్టు ఆదేశాల ప్రకారం తమకు హక్కుగా ఉన్న భూమిని స్వాధీనంచేసి భూమిలోకి ఇతరులు నిర్మిస్తున్న అక్రమ భవన నిర్మాణాలు ఆపాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచెర్ల శ్రీనివాసులు మాట్లాడుతూ బికెపల్లి సర్వేనెంబర్ 8/1లో అమ్మచెరువు వద్ద సుమారు 3ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నదన్నారు. ఈ భూమిలో డివిజన్‌లోని 142 మంది మాజీ సైనికులకు 1995లో భూమిలో ఉన్న చెట్ల ఫలసాయం మాత్రం అనుభవించేందుకు ట్రూసి పట్టాలు రెవెన్యూ అధికారులు ఇచ్చారన్నారు. అయితే ఈ భూమి తనదంటూ బాలాజిరావు అభ్యంతరం తెలపడంతో ఈ వివాదం 2004లో సిసిఎల్‌ఏ కోర్టుకు వెళ్లిందన్నారు. ఈ నేపథ్యంలో ఓ మాజీ ఎమ్మెల్యే రెవెన్యూ అధికారుల అండతో 2016లో ఇంద్రసేన రాజు అనే మాజీ సైనికుని పేరుతో పట్టా సృష్టించి ఈ భూమిని తన పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించుకొన్నారన్నారు. అయితే ఈ భూమికి సంబంధించి కోర్టుకు వెళ్ళడం జరిగిందన్నారు. కోర్టు తీర్పు ప్రకారం మాజీ సైనికులకు ట్రూసి పట్టాలు ఇవ్వడాన్ని సమ్మతించిందన్నారు. అయినా రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో ఆ భూమిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. వెంటనే ఉన్నతాధికారులు నకిలీ పట్టాలను రద్దు చేసి కోర్టు ఆదేశాల ప్రకారం భూమిని మాజీ సైనికులకు స్వాధీనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు నాగరాజు, ఎండి.రెడ్డి, శ్రీరాములు, నారాయణ, టివి.రెడ్డి, ఎస్టిరావు, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.



డి.బి.టీ స్టార్ కాలేజ్ స్కీమ్‌లో భాగంగా డిపార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ గవర్నమెంట్ కాలేజ్ ఫర్ మెన్ వారు "అప్లికేషన్స్ ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ కాంపిటీషనల్ స్టడీస్" అన్న అంశం మీద అంతర్జాతీయ వ వెబినార్ ను నిర్వహించారు. డాక్టర్.నాగప్రసాద్ రెడ్డి (ఇజ్రాయిల్) మరియు డాక్టర్ వీర మోహన్ రావు (లండన్) నుండి ముఖ్య వక్తలుగా పాల్గొని రసాయన శాస్త్ర పరిశోధనా రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు కాంప్యూటేషనల్ స్టడీస్ యొక్క ప్రాముఖ్యత మరియు వాటి అనువర్తనాలను వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి రవీంద్రనాథ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ ,కన్వీనర్ డాక్టర్ రామచంద్ర, ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ రాజేశ్వరి, డిబిటి స్టార్ కాలేజ్ కోఆర్డినేటర్ డాక్టర్ సావిత్రి మరియు రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యం దేశానికి సౌభాగ్యం

**కడప, నవంబర్ 16, ప్రభాతవార్త:**

రాష్ట్రీయ బాలల ఆరోగ్య కార్యక్రమమునకు సంబంధించి కడప నగరం లోని డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల నందు విద్యార్థినీలకు స్కూల్ హెల్త్ స్క్రీనింగ్ పరీక్షల కార్యక్రమమును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు గారు ప్రారంభించినారు. జిల్లాలో ఈరోజు నుండి 6 నెలల నుండి5 సంవత్సరముల వయసులో ఉన్న పిల్లలకు ప్రతి అంగనవాడి సెంటర్ నందు మరియు 6 సం.ల నుండి 15 సం.ల బాల బాలికలకు ప్రతి ప్రభుత్వ పాఠశాల నందు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వాటి వివరములను ఆరోగ్య ప్రగతి రికా ర్డులో నమోదు చేసి, వైద్య చికిత్సలు అందచేయవలనని, ఏదైనా లోపం ఉంటే సమీప రెఫరల్ చేయవలెనని, రెఫరల్ చేసిన వారిని ఆరోగ్య కార్య కర్త, ఆశ కార్యకర్తలు ఫాలోఅప్ చేసి వారికి తగిన ట్రీట్మెంట్ ఇప్పించవలయునని, జిల్లాలో ప్రతి బేస్తవారము మరియు శనివారము బాల బాలికల ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, ఆరోగ్య పరీక్షలు చేసిన వారి వివరాలను నమోదు చేయవలె నని తెలియజేశారు. విద్యార్థినిలకు వ్యక్తిగత పరిశుభ్రత, రక్తహీనత ,చర్మ వ్యాధులు, చెవి ,దంత సమస్యలపై అవగాహన కల్పించారు. ఆరోగ్య సమస్య లు ఏమైన వున్నచో డాక్టర్ తో పరీక్షలు చేయించుకొని మందులు వాడవలయునని. "పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే దేశ వికాసానికి సౌభాగ్యం" అని విద్యార్థులకు తెలియ చేశారు.ఆహార పదార్థాలు వండినప్పుడు పాత్రలు మరియు వంట చేయువారు శుభ్రంగా ఉండవలయునని ,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రిన్సిపాల్ గారికి, ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే గిశిబీది మెడికల్ ఆఫీసర్ కు తెలియజేయవలెనని తెలి పారు. విద్యార్థినీ విద్యార్థులు శారీరక, మానసికంగా ఆరోగ్యంగా ఉంటే చదువు లలో మంచిగా రాణిస్తూ, రేపటి రోజున సమాజంలో మంచి ఉన్నత స్థానంలో ఉంటారని కావున ప్రతి ఒక్క విద్యార్థి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గారైన మాధవి లత గారు ప్రతి వి ద్యార్థినిలకు ఆరోగ్య పరీక్షలు చేపిస్తామని, ప్రగతి రికార్డును భద్రపరుస్తామని ,ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే తమ దృష్టికి తెలియ చేస్తామని చెప్పారు. తదుపరి "లైబ్రరీ వారోత్సవాల" సందర్భంగా లైబ్రెరీ రూంను డాక్టర్ నాగరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమములో జిల్లా ఖతీఖ నోడల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ , వికలాంగుల కాలనీ మెడికల్ ఆఫీసర్ అనూష , ఖతీఖరీ ప్రోగ్రాం మేనేజర్ నవీన్, హెల్త్ ఎడ్యుకేటర్ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిలు మరియు స్టాఫ్ పాల్గొన్నారు.






## నారా రామ్మూర్తి నాయుడుకు రాజంపేటలో ఘనంగా నివాళి



**రాజంపేట అర్బన్, నవంబర్ 16, ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు మృతి చాలా బాధాకరమని, టిడిపికి తీరని లోటని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్ రాజు అన్నారు. చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా, తెలుగుదేశం పార్టీలో మంచి నాయకుడిగా ఎదిగిన రామ్మూర్తి నాయుడు గారి మరణం నారా కుటుంబంలో పాటు టిడిపి కుటుంబానికి కూడ తీవ్రమైన బాధాకరమైన వార్త అని ఆయన మృతికి తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. పార్లమెంట్ క్యాంపు కార్యాలయం ముందు ముఖ్య నాయకులతో కలిసి రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దెపల్లి ప్రతాప్ రాజు, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రమణ్యం నాయుడు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మాజీ రాష్ట్ర డైరెక్టర్ గుల్జార్ బాష, కౌన్సిలర్ రాజేష్, ప్రముఖ అడ్వకేట్ హనుమంతు నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రమణ్యం నాయుడు, పట్టణ యువ నాయకుడు తేజాల ఆనంద్, మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, శవనవారి పల్లె సర్పంచ్ కోటయ్య నాయుడు, తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధులు పరశురాం నాయుడు, జగదాభి పాండురాజు, మైనారిటీ నాయకులు కరీం, బాలాజి నాయుడు, రామారావు, రామ్మోహన్, జంపయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంసలు అందుకుంటున్న అన్నదానం



**ప్రొద్దుటూరు నవంబర్ 16: ప్రభాతవార్త**

పట్టణంలోని మైదుకూరు రోడ్డులోని అన్నర్ థియేటర్ వద్ద శనివారం టిడిపి సీనీ నాయకులు శ్రీకృష్ణాలయ దేవస్థాన కమిటీ చైర్మన్ వల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 1000 మంది ప్రజలు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రజలు మాట్లాడుతూ ఇంటి భోజనంలా, అందరికి నచ్చేలా, లేదనకుండా హోటల్స్ లో కూడా లేని రీతిలో అన్నదానం నిర్వహించడం వల్లా రాజగోపాల్ యాదవ్ సేవా నిరతికి నిదర్శనమన్నారు. ఆయనకు, ఆయన కుటుంబానికి భగవంతుని అనుగ్రహం వుండాలని మరింత మందికి సహకారం అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వల్లా రవిశంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, చింతల రాఘవేంద్ర యాదవ్, సీతంపల్లి రమణ, బంగి శివప్రసాద్, టైలర్ ప్రసాద్, టైలర్ దస్తగిరి, ఏసునాధరెడ్డి, డ్రైవర్ భాషా పాల్గొన్నారు.

## పుట్టుకతో వచ్చే జబ్బులకు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి



**ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 16 ప్రభాతవార్త :**

గడ్డం వీధిలోని అంగన్వాడీ కేంద్రం నందు శనివారం 'రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం 'ను వైద్యాధికారి భరత్ నారాయణ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ నేటి నుండి ప్రతి శనివారం అంగన్వాడీ కేంద్రంలో 6నెలలు మొదలుకొని 5సంవత్సరాల వరకు పుట్టుకతో వచ్చే లోపాలను మరియు ప్రతి గురువారం స్కూల్ ల నందు 1 వ తరగతి నుండి 5వ తరగతి వరకు గల పిల్లలలో బాల్యంలో వచ్చే వ్యాధులను, 6వ తరగతి నుండి 10 వ తరగతి వరకు గల పిల్లలలో కౌమార ఆరోగ్యం గురించి స్క్రీనింగ్ చేస్తారని, పుట్టుక లోపాలు అంటె పెదవి చీలిక, అంగిట్లో చీలిక, చిన్న తల, పెద్ద తల, సంక్రమిత కంటి పొర,సంక్రమిత గుండె జబ్బులు, నెలలు నిండకుండా పుట్టిన పిల్లలు, అలాగే బాల్యంలో వచ్చే చర్మ వ్యాధులు, చెవి సంభందిత సమస్యలు, శ్వాస కోస వ్యాధులు, మూర్ఛ వ్యాధి, దంత సంబంధిత సమస్యలు, గుండె జబ్బులు మొదలగునవి.పిల్లల ఆరోగ్యమే దేశ సౌభాగ్యం కావున మీ పిల్లలందరికి ఆరోగ్య పరీక్షలు చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, అంగన్వాడీ సూపర్ వైజర్ లక్ష్మమ్మ, ఏఎన్ఎం, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలు



**బ్రహ్మంగారి మఠం, నవంబర్ 16, ప్రభాతవార్త:**

జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బ్రహ్మంగారిమఠం మండలంలోని విలేకరుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి పార్కు వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో పాత్రికేయ విలేకరులు కేకును కట్ చేసి జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు అంబిటెట్టి వెంకటసుబ్బయ్య, నారాయణ, రామనాయుడు, అమర్, బాలు, జగన్, రఘు, చంద్రశేఖర్, వెంకట సుబ్బయ్య, రసూల్, నరసింహులు పాల్గొన్నారు

## మండల పరిషత్ అభివృద్ధి ప్రణాళికపై ఒకరోజు శిక్షణ



**గోపవరం, నవంబం16 (ప్రభాతవార్త):**

మండల పరిషత్ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా 205-26 ఆర్థిక సంవత్సరానికి సంబధించి గోపవరం మండల ప్రజా పరిషత్ భవనంలో ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ముందుగా మహాత్మగాంధి, బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజాపరిషత్ అభివృద్ధి ప్రణాళిక తయారు చేయుటకు నిర్వహించిన ఈ శిక్షణలో గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు, కో ఆప్షన్ మెంబర్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ సహాయకులు, వెలుగు వి.వో. అధ్యక్షులు మరియు సంబంధిత లైన్ డిపార్ట్‌మెంటు అధికారులు హాజరయ్యారు.

## సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించాలి



**పీలేరు, నవంబరు 16 ప్రభాతవార్తః**

సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించాలని చిన్మయ మిషన్ స్వామి కష్ణానందస్వామి అన్నారు. శనివారం స్థానిక సదుం మార్గంలోని సర్వోదయ విజ్ఞాన క్షేత్రంలో చిన్మయమిషన్ ఆధ్వర్యంలో కార్తీకవన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులచే తులసీమాత పూజ, గోమాతపూజలు నిర్వహించారు. కష్ణానందస్వామి ఉపన్యాసం చేస్తూ ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో పయనించాలని సూచించారు. కార్తీకమాసంలో భక్తి శ్రద్దలతోదీపారాధన చేయాలని తెలిపారు. గోమాతను పూజించాలని, రక్షించాలన్నారు. భక్తులకు కార్తీక వనభోజనం ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమంలో చిన్మయమిషన్ సభ్యులు, ఆర్ఎస్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీల అభివద్ధి ప్రణాళిక శిక్షణ కార్యక్రమం



**కేవి.పల్లె, నవంబరు 16 ప్రభాతవార్తః**

మండలంలోని 19 గ్రామపంచాయతీలకు సంబంధించి2025-2026 సంవత్సరాలకు సంబంధించి వివిధ రకాల అభివద్ధి కార్యక్రమంలో శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఈశ్వరమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలను గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని పంచాయతీల వారీగా అభివద్ధి ప్రణాళికలను తయారు చేసి ఇవ్వవలసిందిగా కోరారు. ఈకార్యక్రమంలో పంచాయతీ లోని అందరు ప్రజా ప్రతినిధులు, గ్రామ స్థాయి అధికారులు భాగస్వాములుగా చేసుకుని ప్రణాళికలు తయారు చేయవలసిందిగా కోరారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు, సర్పంచిలు , ఎంపీడీఓలు పాల్గొన్నారు.

## 10 సీసీ కెమెరాలు విరాళం

**వేంపల్లె, నవంబరు 16, ప్రభాతవార్త ః**

వేంపల్లెలోని ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలకు స్థానిక నారాయణ విద్యా సంస్థల అధినేత కొట్టే నారాయణరెడ్డి 10 సీసీ కెమెరాలు విరాళంగా ఇచ్చారు. విద్యార్థుల పట్ల జాగ్రత్తలు చాలా అవసరం అని, తన వంతు సాయంగా కెమెరాలు అందించినట్లు ఆయన తెలిపారు. వీటిని ప్రిన్సిపల్ భాస్కర్‌నాయక్, ఉర్దూ అధ్యాపకులు షరీఫ్‌లకు నారాయణరెడ్డి అందించారు.

## గ్రామాల అభివృద్ధికి ఉపాధి హామీ కీలక పాత్ర



**తంబళ్లపల్లె, నవంబరు 16, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండలంలో పంచాయతీల పరిధిలోని గ్రామాల సుస్తిరాభివృద్ధికి ఉపాధి హామీ పథకం కీలక పాత్ర పోషిస్తుందని సర్పంచ్‌లు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఉపేందర్‌రెడ్డి సూచించారు. సభ్యులకు ఈవోఆర్‌డీ దిలీప్‌కుమార్ నాయక్ గ్రామాలలో పేదరిక నిర్మూలన, ఆర్థిక, ఆరోగ్యం, కాలుష్య నివారణ, ఉద్యానవనాల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, సామాజిక వనరులను కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రకటించిన 9 అంశాలతో 2025-26 సుస్థిరాభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏవో థామస్ రాజా, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, ఏపీవో అంజనప్ప, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## గ్రంధాలయ ఉద్యమకారుల సంస్మరణ



**ఖాజీపేట, నవంబర్ 16, ప్రభాతవార్త:**

ఖాజీపేట శాఖ గ్రంధాలయంలో 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంధాలయ ఉద్యమకారు డైన అయ్యంకి వెంకట రమణయ్య, గాడిచర్ల హరి సర్వోత్తమ రావు, ఎస్ఆర్.రంగనాథన్ చిత్రపటాలకు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రంధాలయ అధికారి హరికృష్ణ మాట్లాడుతూ రాజుల కాలంలో మరియు బ్రిటిష్ వారి పరిపాలన కాలంలో కేవలం గ్రంధాలయాలు వారి కోసమే వారికి మాత్రమే పరిమితం అని ప్రజలకు అందుబాటులో లేవని, కాలక్రమేణ గ్రంధాయాలు ప్రజల కోసం అందుబాటులో ఉండాలని గాడిచర్ల హరి సర్వోత్తమరావు, డాక్టర్ ఎస్.ఆర్ రంగనాధన్, అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం తదితర ఉద్యమకారులు చేసిన కృషి ఫలితంగా నేడు ప్రతి గ్రామానికి గ్రంధాలయాలు వెలిశాయని వారి జీవిత చరిత్రను గురించి గ్రంధాలయ పాఠకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠకులు జి.మల్లారెడ్డి, వై.జగన్నాధ రెడ్డి, పివి చలపతి, ఎం.కృష్ణయ్య, ఎ.చెన్నారెడ్డి, సహాయకురాలు పద్మలు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు కుమార్ మృతి

**ఖాజీపేట, నవంబర్ 16, ప్రభాతవార్త:**

ఖాజీపేట మండలం రావులపల్లి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు కుమార్ మృతి చెందాడు. కుమార్ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో చికిత్స పొంది రావులపల్లెలోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటూ శనివారం మృతి చెందారు. ఈయన ఖాజీపేటలో ఈనాడు, ఆంధ్రభూమితో పాటు పలు పత్రికల్లో దీర్ఘకాలికంగా పాత్రికేయుడుగా పనిచేసి సేవలందించారు. పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు కుమార్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. జాతీయ పత్రికాదినోత్సవం నాడు ఒక సీనియర్ పాత్రికేయున్ని కోల్పోవడం దురదృష్టకరం అని పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## పశువుల షెడ్లను పూర్తి చేయాలి



**దువ్వూరు, నవంబర్ 16, ప్రభాతవార్త:**

జాతీమ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా లబ్దిదారులకు మంజూరైన పశువుల షెడ్లను త్వరగా పూర్తి చేయాలని ఉపాధి హామీ ఏపీఓ వసంతకుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన దువ్వూరులో నిర్మిస్తున్న పశువుల షెడ్డును ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సంధబ్బంగా ఆయన మాట్లాడుతూ దువ్వూరు మండలానికి 25పశువుల షెడ్లు మంజూరు అయ్యాయని అన్నారు. వీటిలో రెండు పశువులకు లక్ష 15వేలు, 4పశువులకు లక్ష 85వేలు, 6పశువులకు 2లక్షల 30వేల రూపాయలు ఉపాధి హామి ద్వారా నిధులు మంజూరు చేస్తారన్నారు. లబ్దిదారులు వీటిని త్వరలో నిర్మించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసీ విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## 7మంది జూదరులు అరెస్ట్

**దువ్వూరు, నవంబర్ 16, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చింతకుంట గ్రామ పంచాయతీ నందు శనివారం జూదం ఆడుతున్న 7మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 1400రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. ముందుగా రాబడిన సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించామని అన్నారు. అదుపులోకి తీసుకున్న జూదరులపై కేసు నమోదు చేసి మైదుకూరు కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలి

**వేంపల్లె, నవంబరు 16, ప్రభాతవార్త ః**

విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లోనూ రాణించాలని ఎంఈవో స్టాలిన్ ఐజాక్ అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం వేంపల్లెలో ఎంఎంపి మెయిన్ స్కూల్ నందు పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి వనజాకుమారి, విశ్రాంత ఉపాధ్యాయుడు వెంకట రమణారెడ్డి, ఎంపీపీ స్కూల్ హెచ్ఎం రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ అభివద్ధి ప్రణాళిక తయారీ



**వాల్మీకిపురం, నవంబరు 16 ప్రభాతవార్తః**

మండలంలోని గ్రామ పంచాయతీ అభివద్ధి ప్రణాళిక(జీపీడీపీ) 2025-26 సంవత్సరం తయారు చేయుటకు శిక్షణ కార్యక్రమం 16వ తేదీ వాల్మీకిపురం ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశ మందిరం నందు నిర్వహించారు. ఈకార్యక్రమానికి గౌరవ సర్పంచిలు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఎస్‌హెచ్‌జీ వీఓ లీడర్ ఒకరు ప్రతి గ్రామ పంచాయతీ నుంచి హాజరు కావడం జరిగింది. సుస్థిరాభివద్ధి లక్ష్యాలు, గ్రామపంచాయతీ థీమ్స్, గ్రామ పంచాయతీ ప్రణాళికల తయారీలో ప్రజలందరు భాగస్వాములు చేయాలని గ్రామ పంచాయతీ , ఎంజీఎన్ఆర్ఈజీఏ నిధులు ఇతర శాఖల నిధులతో 2025-26 సంవత్సరాల ప్రణాళిక తయారుచేయవలెనని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిశీలకులుగా డీఎల్‌పీఓ నాగరాజు హాజరైయ్యారు. ఎంపీడీఓ మనోహర్‌రాజు, ఈవోపీఆర్డీ సుధాకర్‌రెడ్డి,రీసోర్సు పర్సన్ నాగరాజు, మండల స్థాయి అధికారులు హాజరైయ్యారు.

## గ్రామ పంచాయతీ అభివద్ధి ప్రణాళిక తయారీ



**పీలేరు, నవంబరు 16 ప్రభాతవార్తః**

మండలంలోని గ్రామ పంచాయతీ అభివద్ధి ప్రణాళిక(జీపీడీపీ) 2025-26 సంవత్సరం తయారు చేయుటకు శిక్షణ కార్యక్రమం ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశ మందిరం నందు నిర్వహించారు. ఈకార్యక్రమానికి గౌరవ సర్పంచిలు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఎస్‌హెచ్‌జీ వీఓ లీడర్ ఒకరు ప్రతి గ్రామ పంచాయతీ నుంచి హాజరు కావడం జరిగింది. సుస్థిరాభివద్ధి లక్ష్యాలు, గ్రామ పంచాయతీ ప్రణాళికల తయారీలో ప్రజలందరు భాగస్వాములు చేయాలని గ్రామ పంచాయతీ , ఎంజీఎన్ఆర్ఈజీఏ నిధులు ఇతర శాఖల నిధులతో 2025-26 సంవత్సరాల ప్రణాళిక తయారుచేయవలెనని తెలపడం జరిగింది. ఈకార్యక్రమంలో పరిశీలకులుగా డీఎల్‌పీఓ నాగరాజు, ఎ ంపీడీఓ శివకుమార్, ఈఓపీఆర్డీ లతీఫ్‌ఖాన్, వైస్ ఎంపీపీ వెంకటాచలపతి, తదితరులు హాజరైయ్యారు.

## ఈవోఆర్డీ ఎస్ఏ గఫూర్ సస్పెన్షన్

**కేవి.పల్లె, నవంబరు 16 ప్రభాతవార్తః**

కేవి.పల్లె ఈవోఆర్డీ ఎస్ఏ గఫూర్ సస్పెన్షన్‌కు గురైనట్లు ఎంపీడీఓ సుధాకర్‌బాబు శనివారం తెలిపారు. ఎస్ఏ గఫూర్ గతంలో పీలేరు పంచాయతీ కార్యదర్శిగా విధులు న్విహించారు. అప్పట్లో పెద్దఎత్తున పీలేరు పంచాయతీలో నిధులు దుర్వినియోగమైయ్యాయని ఆరోపణలు వచ్చాయి. విచారించిన అధికారులు అతనిని సస్పెండ్ చేశారని ఎంపీడీఓ తెలిపారు.

## 19 నుండి ఆధార్ స్పెషల్ క్యాంపులు

**పులివెందుల రూరల్, నవంబరు 16, ప్రభాతవార్త ః**

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ఈనెల 19 నుండి 22వ తేదీ వరకు ఆధార్ స్పెషల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనరు రాముడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 19, 20న ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్), అహోబిళాపురం, ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బెస్తవారిపల్లెలో క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 21న, 22తేదీల్లో జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, బెస్తవారిపల్లె ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ పాఠశాలల్లో ఆధార్ నమోదు కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధార్ సంబంధిత సేవలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు.

## చంద్రబాబు ఐదు నెలల పాలనలో రాయలసీమకు 10 అన్యాయాలు



**వేంపల్లె, నవంబరు 16, ప్రభాతవార్త ః**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఐదు నెలల పాలనలో రాయలసీమకు 10 అన్యాయాలు, మోసాలు, ద్రోహాలు జరిగాయని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కడప జిల్లాలోని పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలకు నేషనల్ మెడికల్ కమీషన్ 50 ఎంబీబీఎస్ సీట్లు మంజూరు చేయగా, ఈ సీట్లు వద్దని చంద్రబాబు లేఖ రాశారన్నారు. దీంతో 50 సీట్లు కోల్పోయామని తెలిపారు. కొప్పర్తి పారిశ్రామిక వాడ నుండి ఎంఎస్ఎంఈ సాంకేతిక శిక్షణా కేంద్రాన్ని అమరావతికి తరలించారన్నారు. సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారాం నిర్మించాల్సి ఉండగా దాని ఊసే లేదన్నారు. కర్నూలులో ఉన్న లోకాయుక్త కార్యాలయాన్ని అమరావతికి తరలించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇలా ఒకవైపు అధికార, అభివృద్ధి వికేంద్రీకరణ అంటూ మరోవైపు పూర్తి కేంద్రీకరణ వైపు పయనించడం విడ్డూరం అన్నారు.

## రాష్ట్రష వ్యవసాయశాఖామంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన కుప్పాల

**సిద్దవటం, నవంబరు 16, ప్రభాతవార్త:**

రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరపు అచ్చెన్నాయుడునకు శనివారం ఉదయం రాష్ట్ర సచివాలయంలో బొగ్గిడివారిపల్లి పంచాయతీ పాలకొండ్రాయునిపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకట సుబ్బయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు కుప్పాల వెంకట సుబ్బయ్య తెలిపారు.

## సుగవాసికి శివపార్వతుల కల్యాణ ఆహ్వానపత్రిక అందజేత

**సిద్దవటం, నవంబరు 16, ప్రభాతవార్త:**

మండలంలోని నిత్యపూజ కోనలో కార్తీక 3వ సోమవారం శివపార్వతుల కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా రాజంపేట నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి సుగవాసి బాలసుబ్రమణ్యంకు కల్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక శనివారం అందించారు. ఈ సందర్భంగా తెదేపా నేత సుబ్బారెడ్డి మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా సోమవారం శివపార్వతుల కల్యాణానికి నియోజకవర్గ ఇన్‌ఛార్జి సుగవాసి బాల సుబ్రమణ్యంకు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు కార్యదర్శి నాగమునిరెడ్డి పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులకు జిల్లా కేంద్రంలోనే శిక్షణ ఇవ్వాలి



**రాయచోటి, నవంబరు 16, ప్రభాతవార్త:**

ప్రధానోపాధ్యాయులకు అందించే లీడర్‌షిప్ శిక్షణలను జిల్లా కేంద్రంలోనే నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రమణ్యంకు శనివారం సాయంత్రం ఉపాధ్యాయ సంఘాలు వినతిపత్రాన్ని అందించారు. ఇటీవల పశ్చిమ గోదావరిలో లీడర్‌షిప్ ట్రైనింగ్‌లో ఒక ప్రధానోపాధ్యాయుడు గుండెపోటుతో మృతి చెందారు. మరొకరు ఐసీయూలో ఉన్నారని ఈ సంఘటనలతో మన రాష్ట్ర విద్యాశాఖాధికారులు ఇకపై లీడర్‌షిప్ ట్రైనింగ్‌లన్నీ జిల్లాల వారీగా జరుపుతామని హామీ ఇవ్వడం జరిగిందని ఆ వినతిపత్రంలో ఉపాధ్యాయ సంఘాలు పేర్కొన్నాయి. అన్నమయ్య జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు అందరికీ శిక్షణను అన్నమయ్య జిల్లాలోనే ఏర్పాటు చేయాల్సిందిగా మనవి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర బాధ్యులు కొండూరు శ్రీనివాసరాజు, ప్రధానోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, మడితాటి నరసింహారెడ్డి, జె.వెంకటరామిరెడ్డి, ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, రామకృష్ణ, ఏపీటీఎఫ్ 257 జిల్లా అధ్యక్షులు అబ్బవరం హరిబాబు, అపస్ జిల్లా అధ్యక్షులు నరసింహులు, ఉపాధ్యాయులు కులశేఖర్‌రెడ్డి, బచ్చల శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు సదాశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పలువురికి జరిమానా

**రాయచోటి, నవంబరు 16, ప్రభాతవార్త:**

రాయచోటి అర్బన్ పోలీసు స్టేషన్ పరిధిలో రాయచోటి యూ/జి పోలీసు స్టేషన్ సీఐ చంద్రశేఖర్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 12 మందిపై కేసు నమోదు చేయడంతో వారికి ఒక్కొక్కరికి రూ.10,500 చొప్పున జరిమానా విధించడం జరిగిందని సీఐ తెలిపారు. రాజశ్రీ స్పెషల్ జ్యుడీషియల్ సెకెండ్ క్లాస్ మెజిస్ట్రేట్ జీసీ ఆసిఫా సుల్తాన్ కోర్టు వారి ముందు హాజరుపరచగా వారికి రూ.10500 జరిమానా చొప్పున 12 మందికి కలిపి రూ.1.26లక్షలు విధించినట్లు సీఐ ఒక ప్రకటనలో తెలిపారు.

## పోలీసు అధికారులతో ముందస్తు జాతీయ లోక్ అదాలత్

**కడప లీగల్, నవంబరు 16, ప్రభాతవార్త:**

జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి.శ్రీదేవి, సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫక్రుద్దీన్‌లు తమ చాంబర్ నందు పోలీసు అధికారులతో ముందస్తు జాతీయ లోక్ అదాలత్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబరు 14వ తేదీ జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ అయ్యే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## 10 మద్యం బాటిళ్లు స్వాధీనం- ఒక వ్యక్తి అరెస్ట్



**సిద్దవటం, నవంబరు 16, ప్రభాతవార్త:**

సిద్దవటం మండలం వంతాటిపల్లె గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమ మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ శనివారం విలేకరులతో సమావేశంలో తెలిపారు. తమకు రాబడిన సమాచారంతో దాడులు చేసి 10 బాటిళ్లు స్వాధీనం చేసుకొని బద్వేలు కోర్టుకు హాజరు పరిచామన్నారు. సిద్దవటం సర్కిల్ పరిధిలో గంజాయి, అక్రమ మద్యం, సారా అక్రమంగా అమ్మే వారిపై నిఘా ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఎక్సైజ్ స్క్వాడ్ సీఐ విశ్వనాథ్‌రెడ్డి, అమీర్‌ఖాన్ బాషా, ఓబుల్‌రెడ్డి, రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు సాయం చేసే వారే నిజమైన ధనవంతులు



**సిద్దవటం, నవంబరు 16, ప్రభాతవార్త:**

ధనవంతులు అంటే కోట్ల రూపాయలు సంపాదించే వారు కాదని పేదలకు తమ వంతు సాయం చేసేవారే నిజమైన ధనవంతులని నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ అధినేత అబ్దుల్ సుభహాన్ అన్నారు. ఒంటిమిట్ట మండలం మలకాటిపల్లి సమీపంలో ఉన్న జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఫౌండర్ అబ్దుల్ సుబహాన్ పేదలకు ఆర్థిక సాయం చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు, ఇమామ్‌లు, మౌజనులకు ప్రతి నెల రూ.500 నుంచి రూ.2వేల వరకు ఆర్థిక సాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏక్తా యాంటీ కరప్షన్ కడప అబ్దుల్ రవమాన్ పాల్గొన్నారు.

## విద్యుత్తులో ఓల్టేజీ సమస్య పరిష్కారమే ధ్యేయం : డీఈ గంగాధరం

**తంబళ్లపల్లె, నవంబరు 16, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండలంలో వ్యవసాయంతో పాటు గృహ అవసరాలకు విద్యుత్తు లో ఓల్టేజీ పరిష్కారమే ధ్యేయమని విద్యుత్తు శాఖ డీఈ గంగాధరం తెలిపారు. శనివారం ఆయన మండలంలోని కన్నెమడుగు సబ్‌స్టేషన్‌లో విద్యుత్తులో ఓల్టేజీ సమస్య పరిష్కారానికి 5 ఎబీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలో విద్యుత్తు సమస్య పరిష్కారానికి 3.15 ఎంబీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఉందని దానికి మరో 5 పెంచడం జరిగిందన్నారు. ఆయన వెంట ఏడీఏ గోవింద్‌రెడ్డి, ఏఈ శేషుకుమార్, లైన్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్, లైన్‌మెన్లు శంకర, శేషు, ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.



## 'డబుల్ చిన్'కు చెక్ పెట్టేద్దాం !



**అందం విషయంలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. కొన్ని చిన్న చిన్న సమస్యలు ముఖాకృతిని దెబ్బతీస్తుంటాయి. డబుల్ చిన్ కూడా అలాంటిదే! గడ్డం దగ్గర కొవ్వులు పేరుకుపోవడం వల్ల అదనపు లేయర్‌లా కనిపిస్తుంటుంది.** ఈ సమస్యతో నలుగురిలోకి వెళ్లడానికి ఇబ్బంది పడుతుంటారు కొందరమ్మాయిలు. అయితే కొన్ని ఇంటి చిట్కాలు పాటిస్తూ డబుల్ చిన్‌ను సులభంగా తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి. ఎందుకిలా?... డబుల్‌చిన్ రావడానికి ముఖ్యంగా 3 కారణాలున్నాయని చెబుతున్నారు నిపుణులు.

- అధిక బరువు-ఆకస్మాత్తుగా బరువు పెరగడం లేదా తగ్గడం వల్ల ఈ సమస్య వస్తుంది. బరువు పెరిగినప్పుడు గడ్డం దగ్గర కొవ్వులు పేరుకుపోవడం, తగ్గినప్పుడు అక్కడి చర్మం వదులుగా మారడమే ఇందుకు కారణం.
- వంశపారంపర్యంగా డబుల్ చిన్ రావడానికి జన్యుపరమైన కారణాలూ ఉన్నాయంటున్నారు నిపుణులు.
- వయసు పైబడడం-వయసు పెరుగుతున్న కొద్దీ ముఖ కండరాలు దృఢత్వాన్ని కోల్పోవడం, తద్వారా గడ్డం కింద కొవ్వు పేరుకుపోవడం, అక్కడి చర్మం వదులువడం వల్ల కూడా డబుల్ చిన్ వస్తుందట!

**ఇంటి చిట్కాలతో ఉపశమనం!..** బాగా నమలండి..!: డబుల్ చిన్ సమస్యతో బాధపడే వారు ఆహారాన్ని బాగా నమిలి మింగాలి. ఇలా చేయడం వల్ల ముఖ కండరాలకు వ్యాయామం అంది పటిష్టంగా తయారవుతాయి. దీనివల్ల అదనపు కొవ్వులు పేరుకుపోకుండా చక్కటి ముఖాకృతిని సొంతం చేసుకోవచ్చు. అలాగే మార్కెట్లో లభించే షుగర్ ఫ్రీ చూయింగ్ గమ్స్ నమలడం కూడా మంచిదే తద్వారా దవడల దగ్గర పేరుకున్న కొవ్వు సులభంగా కరుగుతుంది.

**తెల్లసొనతో..** రెండు గుడ్లలోని తెల్లసొన, ఒక టేబుల్‌స్పూన్ పాలు, కొద్దిగా తేనె-నిమ్మరసం.. ఇవన్నీ బాగా కలిపి ఈ మిశ్రాన్ని డబుల్ చిన్ ఉన్న చోట ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. అలా 30 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి.

## రాయలసీమ హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలి




**మైదుకూరు, నవంబర్ 16, ప్రభాతవార్త:**
రాయలసీమ హక్కుల కోసం రైతు సేవా సమితి ఆధ్వర్యంలో మైదుకూరు పట్టణ స్థానిక అంబేద్కర్ సర్కిల్లో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి రమణ మాట్లాడుతూ రాయలసీమ వెనుకబాటు తనం, అభివృద్ధి చెందకపోవడానికి ప్రధాన కారణం అని రాయలసీమ నుంచి అసెంబ్లీకి,పార్లమెంటుకు ఎన్నికైనటువంటి ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా రాయలసీమ హక్కుల కోసం ప్రతి ఒక్కరు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. అంతేకాకుండా 1953వ సంవత్సరం మద్రాసు నుంచి విడిపోయి కర్నూలు రాజధానితో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడితే,1956వ సంవత్సరం తెలంగాణతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పాటుతో రాయలసీమ కర్నూల్ రాజధాని కోల్పోయి నష్టం పోవడం జరిగిందని. ఈ 13 సంవత్సరాల కాలంలో నిధులన్నీ రాజధాని అమరావతికి, మరో ప్రాంతం విశాఖపట్నంకు, సాగునీటి ప్రాజెక్టులు పోలవరంకు కేటాయించి అభివృద్ధి చేస్తున్నారు తప్ప రాయలసీమ ప్రాంతంలో పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి మరిచి, నిరుద్యోగ యువతకు పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కోసం లేదా నూతన ప్రాజెక్టు కోసం నిధులు కేటాయించి అభివృద్ధి కోసం పాటుపడడం లేదు. కావున ఇప్పటికైనా రాయలసీమ ప్రాంతంలోని ప్రజలు, మేధావులు, రైతులు, నిరుద్యోగులు రాజకీయాలకు అతీతంగా రాయలసీమ హక్కుల కోసం, అభివృద్ధి కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సమితి మైదుకూరు పట్టణ నియోజకవర్గ నాయకులు శ్రీనివాసులు, రామ్మోహన్, సంజీవ రాయుడు, షామీర్‌భాష, సుబ్బరాయుడు, రామాంజనేయరెడ్డి, గుర్రప్ప పాల్గొన్నారు.

## పెండింగ్ మెస్ చార్జీలను విడుదల చేయాలి

**కడప ఎడ్యుకేషన్, నవంబర్ 16, ప్రభాతవార్త:**




రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఎస్సి, బీసీ ఎస్టీ మైనారిటీ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు గత ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరు నెలలు పూర్తి కావస్తున్న వీరికి ప్రభుత్వం నుంచి రావాల్సిన మెస్ చ్చార్జీలు నేటి వరకు విడుదల కాలేదన్నారు. ప్రస్తుతం చలికాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో హాస్టల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి బెడ్ సీటు, మూడు జతల యూనిఫాము, ప్లేట్లు పెట్టెలు, బకెట్లో మగ్గులు కూడా అందించాలని, హాస్టల్ల నిర్వహణకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న మెస్ బిల్లు వెంటనే విడుదల చేసి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లకు అప్పుల బాధలనుండి ఉపశమనం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నరసింహ, రామ్‌చరణ్, అనిల్, రవీంద్ర పాల్గొన్నారు.

## ఆరోపణలపై న్యాయపోరాటం చేస్తా

**ప్రొద్దుటూరు నవంబర్ 16 ప్రభాతవార్త**



దళిత సైన్యం నాయకులు గాలిపోతుల సుదర్శన్ తనపై నిరాధారమైన ఆరోపణలు చేశారని వాటిని తీవ్రంగా ఖండిస్తూ వారి ఆరోపణలపై న్యాయపోరాటం చేస్తామని హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, జై భీమ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కరుణాకర్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో రైటర్గా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ బాలయ్య బాధితుల నుండి లంచం డిమాండ్ చేసిన క్రమంలో యూపీఐ ద్వారా 5 వేలు పంపించామన్నారు. లంచం పంపిన తర్వాతే కేసు నమోదు చేశారన్నారు. ఇలాంటి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కరుణాకర్ యాదవ్ డిమాండ్ చేసిన సంగతి పత్రికలలో ప్రచురితమైందన్నారు. ఈ విషయంలో బాలయ్య మంచం అడగలేదని విచారణలో చెప్పాలని బాలయ్య అనుచరులు కోరడం జరిగిందన్నారు కానీ విచారణలో ఉన్నది ఉన్నట్లుగానే వెల్లడిస్తానని తెలిపామన్నారు. అవినీతికి పాల్పడిన అధికారి మరియు ఆయన ప్రోత్సహిస్తున్న దళిత నాయకులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో కైఫా కార్తీక్ హరి వీరన్న లక్ష్మీనారాయణ రాజేష్ మస్తాన్ సూరి రమణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో తెలుగుదేశం సభ్యత్వ నమోదులో రాజంపేట పార్లమెంటు రెండో స్థానం

**రాజంపేట అర్బన్, నవంబర్ 16 ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలో రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం రెండో స్థానంలో నిలిచిందని, సమిష్టి కృషితోనే ఈ ఫలితం సాధ్యమైందని జిల్లా అధ్యక్షుడు చెమ్మర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు. రాష్ట్రంలో రాజంపేటకు రెండో స్థానం వచ్చిన సందర్భంగా శనివారం స్థానిక ఎ ార్లమెంట్ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాజంపేట పార్లమెంట్ సభ్యత్వ నమోదులో రెండవ స్థానంలో ఉన్న అతి త్వరలో రాష్ట్రంలోనే మొదటి స్థానాన్ని వెళ్లే అవకాశాలు ఉన్నాయన్నారు.

## విద్యార్థులకు ఆటలు పోటీలు



**మైదుకూరు, నవంబర్ 16, ప్రభాతవార్త:**
57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భముగా శనివారం హైస్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు రన్నింగ్, మ్యూజికల్ చైర్స్, ఆటలు ఆడించడం జరిగింది. విద్యార్థులకు 2011 24 తేదీ బుధవారం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుంది అని గ్రంథాల అధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయ పితామహులకు నివాళి

**రైల్వేకోడూరు అర్బన్, నవంబర్ 16, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని పంచాయతీ దగ్గర ఉన్న గ్రంథాలయంలో శనివారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గ్రంథాలయ నిర్మాణ సారథుల డాక్టర్ ఆర్ ఎస్ రంగనాథన్, పోతూరి నాగభూషణం, జి వెంకటరమణయ్య చిత్రపటాలకు ఉపాధ్యాయుడు దశరథ పూలమాల వేసి ఘన నివాళిఅర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సమాచారాలు తెలుసుకోవాలంటే వార్త పత్రికల ద్వారా, రేడియోల ద్వారా తెలుసుకునే వారమని సామాన్య విద్యార్థులు ఉద్యోగ పోటీ పరీక్షలకు గ్రంథాలయాల ద్వారానే అనేకమంది నిరుద్యోగ యువకులు ఇక్కడ చదువుకొని పోటీ పరీక్షల్లో ఉద్యోగలకు ఎంపిక అయ్యారని ప్రస్తుతం సమాజం విద్యార్థులు, యువకులు, సెల్‌ఫోన్‌లకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క విద్యార్థి ఖాళీ సమయంలో గ్రంథాలయానికి వచ్చి మహా నాయకుల పుస్తకాల జీవితాల ద్వారా విజ్ఞానం పొంది సమాజంలో వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి శ్రీనివాసులు గర్ల్స్ హైస్కూల్ బాలికలు పాల్గొన్నారు.

# రాయలసీమలోని కార్యాలయాల తరలింపు, ఎత్తివేతను ప్రతిఘటించండి

**ప్రొద్దుటూరు నవంబర్ 16 ప్రభాతవార్త**
కడప నుండి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ కేంద్ర కార్యాలయం, కర్నూలు నుండి హెచ్‌ఆర్‌సి. లోకాయుక్త కార్యాలయాల ఎత్తివేతను, తరలింపును ప్రతిఘటించండని సీమ ప్రజలకు రాయలసీమ విద్యావంతుల వేదిక సీమ ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక తాసిల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కొండంత ఆశతో ఎన్నడూ లేనివిధంగా సీమనుండి అత్యధిక ప్రజాప్రతినిధుల నిచ్చిన ప్రజలను కూటమి ప్రభుత్వం తీవ్రంగా నిరాశపరిచిందన్నారు. తక్కువ కాలంలోనే రాయలసీమ పట్ల తమకున్న వివక్షతను కూటమి ప్రభుత్వం బట్టబయలు చేసిందన్నారు. శ్రీబాగ్ ఒప్పందం మేరకు రాజధాని కాకపోయినా, కనీసం హైకోర్టును రాయలసీమలో ఏర్పాటు చేస్తారని సీమ ప్రజలు ఆశించారన్నారు. అదీ జరగకపోగా, ఇప్పటికే ఏర్పాటు చేసిన లోకాయుక్త, మానవహక్కుల కమీషన్ కార్యాలయాలను అమరావతి తరలించాలనే నిర్ణయం చాలా దుర్మార్గమైనదన్నారు. దీన్ని తక్షణం విరమించుకోవాలని రాయలసీమ విద్యావంతుల వేదిక డిమాండ్ చేస్తుందన్నారు. పార్టీల కతీతంగా ప్రజాప్రతినిధులందరూ సీమ డిమాండ్లకై సంఘటితంగా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే తన ప్రతిపాదనలను మానుకోవాలని లేకపోతే సీమ



ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యా వంతుల వేదిక జిల్లా కన్వీనర్ మహమూద్, విరసం కార్యవర్గ సభ్యులు వరలక్ష్మి, చైతన్య మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పద్మ, దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లయ్య, మహిళా శక్తి కన్వీనర్ వడ్ల లక్ష్మీదేవి, విద్యార్థి శక్తి కన్వీనర్ హరిత, సృజనా సామాజిక వేదిక కన్వీనర్ శ్రీనివాసుల రెడ్డి, పికే ఎస్ కన్వీనర్ నాగేంద్ర, విద్యా వంతుల వేదిక సభ్యులు జగదీష్, శ్రీను, దర్బాన్, ఇస్మాయిల్, వెంటక సుబ్బయ్య పాల్గొన్నారు.

## న్యాక్ గుర్తింపు పొందిన గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాల

**ప్రొద్దుటూరు నవంబర్ 16 ప్రభాతవార్త**




ప్రొద్దుటూరు మండల పరిధిలోని గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు న్యాక్ గుర్తింపు లభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రామఘుబ్బమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఈ నెల 4 మరియు 5 తేదీలలో న్యాక్ బృందం కళాశాలను పరిశీలించిందన్నారు. న్యాక్ బృందంలో దీన్ బందు ఛోటు రామ్ విశ్వవిదానాలయం నుండి ప్రొఫెసర్ మనోజ్ దుహన్, ఒరిస్సాలోని ఎమ్మెస్ సిబి విశ్వవిద్యాలయం నుండి ప్రొఫెసర్ హిమబిందు మరియు తెలంగాణలోని తీగల క్రిష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల నుండి ప్రొఫెసర్ వెంకట మురళీ మోహన్ లు ఉన్నారన్నారు. ఈ బృందం రోజుల పాటు కళాశాలలోని వివిధ విభాగాలు, బోధనాపద్ధతులు, పరిశోధనా అంశాలు, సేవా కార్యక్రమాలు, ప్రయోగశాలలు తదితర అంశాలను పరిశిలించి కళాశాలకు న్యాక్" బి++" గ్రేడును నిర్ణయించారని ఆమె తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా బృంద సభ్యులు కళాశాలలోని విద్యార్థినిలు, తల్లి దండ్రులు, పూర్వపు విద్యార్థినిలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారన్నారు. కళాశాలకు ఈ గుర్తింపు రావడానికి కృషి చేసిన ప్రిన్సిపాల్ అధ్యాపక మరియు ఇతర సిబ్బందిని ఇందుకు కృషి చేసిన ప్రిన్సిపాల్స్ అధ్యాపక మరియు ఇతర సిబ్బందని కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ, డైరెక్టర్లు నాగూరు, రవీంద్రారెడ్డి, కో డైరెక్టర్ శైలూష, వివిధ విభాగ అధిపతులు ప్రకాష్ రావు, జాబీర్, యకూబ్ అలి, విజయమ్మ, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్లొన్నారు.

## వివియంలో మెరిసిన కడప విద్యార్థులు

**కడప, నవంబర్ 16, ప్రభాతవార్త:**



కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఎన్సీ ఈఆర్టీ, ఎన్సిఎస్ఐఎం, విజ్ఞాన భారతి సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సైన్స్ ప్రతిభా అన్వేషణ పరీక్ష విద్యార్థి విజ్ఞాన్ మంథన్ వివిఎం 2024 25 పరీక్షల్లో కడప జిల్లా నుండి తక్వా హైస్కూల్, ప్రొద్దుటూరు లో 8వ తరగతి చదువుతున్న ఖురేషి సుమయ్య షాకీర్‌కు ప్రథమ ర్యాంక్ సాధించగా, ప్రొద్దుటూరు మున్సిపల్ హై స్కూల్ నందు ఆరవ తరగతి చదువుతున్న పొట్టారెడ్డిగారి స్నేహరెడ్డికి జిల్లా ప్రథమ ర్యాంక్ సాధించగా, ప్రొద్దుటూరు లోని నారాయణ స్కూల్ నందు 6వ తరగతి చదువుతున్న పెసల జాన్ చెరిల్ సుబ్బారెడ్డికి సెకండ్ ర్యాంక్ సాధించారన్నారు. ఈ ర్యాంకులు సాధించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్‌లకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రస్థాయి క్యాంపుకు ఎన్నికైన విద్యార్థులను కడప జిల్లా వివిఎం కోఆర్డినేటర్ రామిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి శిక్షణ నిచ్చిన జయ భారతి రెడ్డి. అభినందించారు. ఎంపికైన విద్యార్థులకు వచ్చే డిసెంబర్ నెలలో జరిగే రాష్ట్రస్థాయి పరీక్షల్లో కడప జిల్లా తరఫున పాల్గొన్న పోతున్నారని తెలిపారు.

## రామాలయము టెంపుల్ రాతి కట్టడం ప్రారంభం

**ముద్దనూరు. నవంబర్ 16. ప్రభాతవార్త:**
పట్టణంలోని నూతనంగా నిర్మిస్తున్న రామాలయం టెంపుల్ పనులు గత కొద్ది రోజుల్లో బేస్మెంట్ పనులు పూర్తి అవడంతో శనివారం నాడు నంద్యాల జిల్లా ఆర్లగడ్డ గ్రామం నుంచి మొలిచిన రాతి శిలలను గుడి వద్దకు చేర్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు కాంట్రాక్టర్ మాట్లాడుతూ వీలైనంత త్వరలో రామాలయం గుడి పనులను పూర్తి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో గుడి రవిశంకర్ శంకర్ స్వామి బత్తల రవి కంచయ్య సుబ్బయ్య భక్తులు పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగంపై విచారణ



**సుండుపల్లి, నవంబర్ 16, తర్వాత వార్త:**
మండలంలోని చేపట్టిన అభివృద్ధి నిధులు దుర్వినియోగం అయ్యాయని అన్నమయ్య జిల్లా సర్వోన్నత అధికారికి సుండుపల్లి మండలానికి చెందిన వ్యక్తి ఫిర్యాదు చేయడంతో శనివారం విచారణ నిర్వహించినట్లు డిపిఓ బాలకృష్ణారెడ్డి తెలిపారు. పై అధికారుల ఆదేశాల మేరకు జరిగిన పనుల పై రికార్డులు తనిఖీ చేయడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా పలు గ్రామపంచాయతీలలో మరియు మండల నిధులు పెద్ద మొత్తంలో దుర్వినియోగం అయినట్లు ఫిర్యాదు వచ్చిందన్నారు. ఎక్కడ ఎక్కడ ఏం పనులు చేశారు. ఆ బిల్లులను పరిశీలించడం జరిగిందన్నారు. పై అధికారుల ఆదేశాల మేరకు విచారణ నిర్వహించి నివేదికను అధికారులకు అందజేయనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

- సామాజిక పురోగతికి సోపానాలు గ్రంథాలయాలు
- ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి వెల్లడి

**సంబేపల్లె, నవంబరు 16, ప్రభాతవార్త:**



గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. శనివారం సంబేపల్లె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టరును గ్రంథాలయ అధికారి రెడ్డిశేఖర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవన వికాసానికి, సామాజిక పురోగతికి సోపానాలు గ్రంథాలయాలన్నారు. యువకులు, విద్యావంతులు, విద్యార్థులు అందుబాటులో ఉన్న గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సంబేపల్లె బ్రాంచ్ గ్రంథాలయం రికార్డు అసిస్టెంట్ రెడ్డిశేఖర్ మాట్లాడుతూ నవంబరు 14 నుంచి 20వ తేదీ వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుకోవడంతో డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అంతేకాక వకృత్వ, చిత్రలేఖనం, క్విజ్, క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు. కావునా విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గణిత ఉపాధ్యాయులు దేవప్రసాద్‌రెడ్డి, పీఎం బాషా, విజయభాస్కర్, రవిశంకర్, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## బోయ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా సర్పంచ్ ప్రభాకర్

**మదనపల్లె, నవంబర్ 16 ప్రభాతవార్త :**



వాల్మీకి బోయ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా చీకలబైలు సర్పంచ్ ఎం.ప్రభాకర్ నియామకం అయ్యారు. గత వైసిపి ప్రభుత్వ ప్రభంజనంలో చీకలుబైలు సర్పంచ్‌గా ఆయన గెలుపొందడం జరిగింది. అప్పట్లో వైసిపి ప్రభుత్వం ప్రభాకర్‌పై పలు అక్రమ కేసులు జైలుకు పంపడం జరిగింది. టిడిపి ప్రభుత్వం గుర్తించి వాల్మీకి బోయ కార్పోరేషన్ డైరెక్టర్‌గా ఆయనను నియామకం చేయడం పట్ల పలువురు అభినందిస్తున్నారు. ఈసందర్భంగా డైరెక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే షాజహాన్‌బాషాకు, మంత్రులకు, ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్టీసిని లాభాల్లో పయనించేలా చూడాలి

**వన్‌డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి**



గేట్‌మీటింగ్‌లో మాట్లాడుతున్న దృశ్యం

**మదనపల్లె, నవంబర్ 16 ప్రభాతవార్త :**
ఆర్టీసి సంస్థ లాభాల్లో ఉండేలా ప్రతి ఉద్యోగి చిత్తశుద్ధితో కృషి చేయాలని వన్‌డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డి తెలిపారు. శనివారం ఆర్టీసి డిపో ప్రాంగణంలో వన్, టూ డిపోల ఆర్టీసి ఉద్యోగులకు గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసి ఉద్యోగులు అందరూ ఓపిఆర్‌ఎస్ సర్వీసులు, నాన్ ఓపిఆర్‌ఎస్ సర్వీసులు సమయపాలన పాటించాలని, ట్రాఫిక్ సూపర్‌వైజర్లు బస్టాండు నందు ఉండి సర్వీసులు సమయపాలనతో పంపాలని తెలిపారు. ప్రయాణీకులకు సౌకర్యార్థంగా సర్వీసులు నడపాలన్నారు. ప్రయాణీకులు చెయ్యి ఎత్తిన చోట బస్సు ఆపి క్షేమంగా తీసుకెళ్లాలన్నారు.

## ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు సాధనకై పోరాడుదాం

**ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ**




ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

**మదనపల్లె, నవంబర్ 16 ప్రభాతవార్త :**
ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు సాధనకై ఐక్యంగా పోరాడుదామంటూ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ విజయవాడలో జరుగుతున్న ధర్నాకు సంఘీభావంగా శనివారం టమోటా మార్కెట్‌యార్డు వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డ్రైవర్లకు ఈపిఎఫ్, ఈఎస్ఐ పెన్షన్‌తో కూడిన సంక్షేమ బోర్డు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇవ్వడం జరిగిందన్నారు. డ్రైవర్లకు వాహనమిత్ర కింద రూ.15వేలు ఇస్తామని, డీజల్, పెట్రోల్‌ధరలు తగ్గిస్తామని, డ్రైవర్ల పిల్లలకు విద్యాదీవెన మంజూరు చేస్తామని, జిఓనెంబర్ 21, 31లను రద్దు చేస్తామని హామీ ఇచ్చి నాలుగు నెలలు అవుతున్నా ఇంతవరకు అమలు చేయాలన్నారు. ఆటోడ్రైవర్లకు ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన జీఓల వల్ల ఆటో రవాణా రంగంపై ఆర్థికభారం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుమల, రెడ్డప్ప, మురళి,కరీముల్లా, రవి, జహంగీర్, వెంకటేష్, సయ్యద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**పెండ్లిమర్రి, నవంబరు 16, ప్రభాతవార్త:**



పెండ్లిమర్రి శాఖా గ్రంథాలయంలో మూడో రోజు శనివారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా స్థానిక హైస్కూల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్ వెంకట సుబ్బయ్య, ఉపాధ్యాయురాలు కళావతి తదితరులు పాల్గొన్నారు.

## గుంతలమయమైన గ్రామీణ రహదారులు

- ఆదమరిస్తే అంతే సంగతులు

**ఓబులవారిపల్లె, నవంబరు 16, ప్రభాతవార్త:**



గత 4 రోజులుగా అల్పపీడనం కారణంగా తుఫాన్‌తో వర్షం కురవడంతో వర్షానికి తోడు గుంతలు జతకట్టి దర్శనమిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు ఎటు పై ఎటు పక్క చూసినా గుంతలు గుంతలుగా ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదమరిస్తే అంతే సంగతులంటూ ద్విచక్ర వాహనదారులు సైతం ఆరోపిస్తున్నారు. పాదాచారులు వెళ్లాలన్నా నరకయాతన చవి చూడాల్సి వస్తోంది. ప్రజల సమస్యలు గాలికి వదిలేయకుండా ప్రజా సంక్షేమానికి పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అటు గ్రామస్థులు, ఇటు ప్రయాణికులు సంబంధిత ఉన్నతాధికారులను ప్రజలు కోరుతున్నారు.

## ఈనెల 25 నుంచి 108 సిబ్బంది సెమ్మె

**కలికిరి, నవంబరు 16, ప్రభాతవార్త:**



ఏపీ 108 అంబులెన్స్ సర్వీస్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు సుదీర్ఘకాలంగా అపరిష్కృతసమస్యల పరిష్కారం కానందుకు ఈనెల 25 నుంచి సమ్మెలోకి దిగుతున్నట్లు 108 సిబ్బంది తెలిపారు. ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖలో ఏకూడా లేని విధంగా 108 సర్వీస్‌లో రోజుకు రెండు షిఫ్ట్‌లలో షిఫ్ట్‌కు 12 గంటల చొప్పున తీవ్ర పని ఒత్తిడితో పని చేయడం కారణంగా చాలా మంది ఉద్యోగులు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. తక్షణం తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీ రమణ, ఎల్లమ్మ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## దోమలు నివారణకు చేప పిల్లలను వదిలిన ఆరోగ్య సిబ్బంది



**ముద్దనూరు. నవంబర్ 16 ప్రభాతవార్త**
ముద్దనూరు పట్టణంలోని ఆరవ వార్డులో హరిజనవాడలో గత కొద్దిరోజులుగా విష జ్వరాలు వస్తున్నాయి. వార్తా కథనాలు రావడంతో జిల్లా ఆరోగ్య యంత్రాంగం హరిజనవాడలోని ఆరో వార్డును పరిశీలించింది. ఇక్కడ పెద్ద కాలువ మురికి నీరు నిల్వ ఉండడంతో దోమల తీవ్రత ఎక్కువ ఉందని తెలుసుకొని శనివారం మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్ష్మయ్య, ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కరిష్మాతో కలిసి హరిజనవాడలోని ఆరవ వార్డు నందు పెద్ద కాలువలో గంబూజియాచేప పిల్లలను వదిలారు ఆరోగ్యాధికారులు మాట్లాడుతూ ఇంటి పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శోభ కుమారి ఏ. యన్. యం.ఇందిరమ్మ ఆశ కార్యకర్త భారతి పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు




**గాలివీడు, నవంబర్ 16(ప్రభాతవార్త):**
మండల కేంద్రంలోని శాఖ గ్రంధాలయం ఆధ్వర్యంలో 57 జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో లైబ్రేరియన్ రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 160 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ విద్యార్థులకు మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గేశ్వరరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన దివ్యాంగులకు ఉచితంగా పరికరాలు పంపిణీ

**ముద్దనూరు. నవంబర్ 16. ప్రభాతవార్త:**
పట్టణంలోని మండల అభివృద్ధి కార్యాలయం నందు శనివారం ఎండిఓ ముకుంద రెడ్డి పత్రికా విలేకరుల సమావేశంతో మాట్లాడుతూ మండలంలోని ఎంపిక కాబడిన దివ్యాంగులకు ఉచితంగా పరికరాలు పంపిణీ కార్యక్రమం జమ్మలమడుగు పట్టణంలోని ముద్దనూరుకు వెళ్లే రహదారి యందు నానుబాల యలప్ప కళ్యాణమండపంలో సోమవారం నాడు మండలంలోని ఎంపిక కాబడ్డ అర్హులైన దివ్యాంగులు హాజరయ్యి ఉచితంగా ఇస్తున్న పరికరాలను తీసుకోవాలని ఎండిఓ తెలిపారు.

## గ్రంథాలయ ఉద్యమకారుల సంస్మరణ

**చెన్నూరు, నవంబర్ 16 (ప్రభాతవార్త)**




చెన్నూరు గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం గ్రంథాలయ ఉద్యమకారులైన అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరి సర్వోత్తమరావు, ఎస్ ఆర్. రంగనాథన్ చిత్రపటాలకు చెన్నూరు హై స్కూల్ (బాలుర) ప్రధానోపాధ్యాయులు ఏ. పద్మనాభం పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ రాజుల కాలంలో మరియు బ్రిటిష్ వారి పరిపాలన కాలంలో కేవలం గ్రంథాలయాలు వారి కోసమే, వారికి మాత్రమే పరిమితం అని ప్రజలకు అందుబాటులో లేవని చెప్పారు. కాలక్రమేణ గ్రంథాలయాలు ప్రజల కోసం అందుబాటులో ఉండాలని గాడిచర్ల సర్వోత్తమరావు, డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్, అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం తదితర ఉద్యమకారులు చేసిన కృషి ఫలితముగా నేడు ప్రతి గ్రామానికి గ్రంథాలయాలు వెలిశాయని వారి జీవిత చరిత్రను గురించి గ్రంథాలయ పాఠకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు రంగనాయకులు, బీడీసీ నిర్వాహకురాలు అరుణకుమారి పాల్గొన్నారు. అనంతరం గ్రంథాలయ అధికారి కే. హరి కృష్ణ గ్రంథాలయ ఉద్యమకారుల యొక్క జీవిత చరిత్రల గురించి పాఠకులకు ,విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.

## పేదవారి సొంతింటి కలను కూటమి ప్రభుత్వమైన సహకారం చేస్తుందా

**ముద్దనూరు.నవంబర్16. ప్రభాతవార్త:**



పేదవారి సొంతింటి కలలను టిడిపి బిజెపి జనసేనల కూటమి ప్రభుత్వమైన పేదవారి సొంతింటి కలలను నెరవేరుస్తుందా లేక కలలుగానే కాలం గడిచిపోతుందా అని జమ్మలమడుగు నియోజకవర్గ సిపిఎం కార్యదర్శి ఏసుదాసు ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం నాయకులు శనివారం పట్టణంలోని జగనన్న కాలనీలను పక్కా గృహాలను సందర్శించి వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఇంటి స్థలాలలో పేద ప్రజలు అప్పుచేసి వేల రూపాయలతో పక్క గృహాలను బేస్ మట్టం వరకు కొందరు నిర్మించుకున్నారన్నారు. గత ప్రభుత్వం నుంచి లబ్ధిదారులకు ప్రభుత్వం రాయితీ నుంచి డబ్బులు రాక కాలనీలలో కనీస వసతులు లేకపోవడంతో నిర్మాణాలు మధ్య దశలోనే ఆగిపోయి ముళ్ళ పొదలు, దర్శనమిస్తున్నాయని వాపోయారు. కూటమి ప్రభుత్వమైన పేదవారికి సొంత ఇంటి కలను సాకారం అయ్యేలా చొరవ చూపి గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి గృహ నిర్మాణాలకు సంబంధించిన బిల్లులపై అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఏ. వినయ్ కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాసిరకంగా విద్యుత్తు లైన్లు

**వీరబల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త:**



మండలంలో గత నెలల నుండి విద్యుత్ లైన్లు పనులు సాగుతున్నాయి. అయితే ఈ లైన్లు పనులు ప్రభుత్వం ఓ కాంట్రాక్టర్‌కు అప్పజెప్పడం జరుగింది. సదరు కాంట్రాక్టర్ కూలీల ద్వారా పోల్లు నాటడం, వైర్ లాగడం వంటి పనులు చేపట్టారు. ప్రస్తుతం మండలంలో ఈ పనులు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం కాంట్రాక్టర్లకు ఆ పనులలో అప్పజెప్పడం పూర్తయిన తర్వాత విద్యుత్ శాఖ అధికారులు స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది. అయితే ఈ పనులు జరిగేటప్పుడు ఏ అధికారి పరిశీలించడం లేదు దీంతో కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా పనిలో నాణ్యత లేకుండా నాసిరకంగా పోల్లు పూడ్చడం, లైన్ లాగడం జరుగుతున్నది. పనులు నాసిరకంగా చేపడం వలన ఏమాత్రం చిన్న గాలి వీచిన పోలు పడిపోవడం, వైర్లు తెగిపోవడం దాంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా మండలంలో రాగి మాను తొగట పల్లె నుండి వెళ్లే రోడ్డు మార్గం ప్రక్కన విద్యుత్తు లైన్లు పనులు జరుగుతున్నాయి. ఇటీవల గత మూడు రోజుల నుండి మండలంలో అరకొర కురుస్తున్న వర్షాలకే పోల్లు ఒంగిపోవడం, కరెంటు తీగలు తెగిపోవడం వంటివి జరుగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లు ద్వారా చేపట్టిన పనులను పర్యవేక్షించి సక్రమంగా జరిగేటట్లు చూడాలని పలువురు కోరుతున్నారు. ఈ పనులపై మండల విద్యుత్ శాఖ అధికారి ఏఈని వివరణ అడగగా సక్రంగా పనులు చేయాలని కాంట్రాక్టర్లకు సూచించినట్లు ఆయన వివరణనిచ్చారు

